జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం | 18 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 5



# గిరిజన సమస్యలు తక్షణమే పరిష్కరించేలా అధికారులు చొరవ చూపాలి

**–గిరిజన దర్బార్ లో పీవో రాహుల్**



*భద్రాచలం, ఫిబ్రవరి 17( ప్రజాజ్యోతి ):*

సుదూర మారుమూల గిరిజన ప్రాంతాల నుంచి వివిధ సమస్యలపై గిరిజన దర్బార్ కు సమస్యలు విన్నవించుకునేందుకు వచ్చిన గిరిజనుల సమస్యలను యూనిట్ అధికారులు తక్షణమే

మిగతా 2 లో...



2 లో..

## అమ్మో..పాఠశాలలో...
# క్షుద్ర పూజలు..?

- భయంతో పరిగెడుతున్న విద్యార్థులు
- నేను పోను తల్లో సర్కారు పాఠశాలకు
- అయోమయంలో ఉపాధ్యాయులు
- పాఠశాలలకు పెను ప్రమాదం
- జిల్లా కలెక్టర్ దృష్టి సారించి చర్యలు తీసుకోవాలి

*కొత్తగూడెం, ఫిబ్రవరి 17 ప్రజాజ్యోతి :*

అనాగరికత జీవితాలకు అర్థాలు మార్చి నాగరికత ప్రపంచంలోకి విద్యార్థులను ఆహ్వానించే దేవాలయాల లాంటి పాఠశాలలకు నేడు పెను ప్రమాదం ముంచుకొస్తుంది. అభం శుభం తెలియని విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తూ కొందరు ప్రబుద్ధులు చేసిన వికృత చేష్టల వల్ల జిల్లాలో ఆయా ప్రభుత్వ పాఠశాలలో హాజరు శాతం గణనీయంగా తగ్గే పరిస్థితి నెలకొంది. అందుకు కారణం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బాలికుంట గ్రామంలో ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ ఇంగ్లీష్ , తెలుగు మీడియం పాఠశాలలో కొందరు ప్రబుద్ధులు ఏకంగా పాఠశాలల్లోనే క్షుద్ర పూజలు నిర్వహించారు. ఈ సంఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపింది. ఉదయం పాఠశాల తెరిచి చూస్తే పసుపు, కుంకుమలతో వికృత ఆకార బొమ్మలు వేసి క్షుద్ర పూజలు జరిగినట్లు సృష్టించారు. ఈ సంఘటన చూసిన విద్యార్థులు పరుగు పరుగున పిల్లలు భయపడుతూ ఇళ్లకు వెళ్లి వారి వారి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. పాఠశాలలో

మిగతా 2 లో...

## అత్యంత వైభవంగా...
# రాజశ్యామల యాగం




*భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి ):*

భద్రాచలం పట్టణంలోని గో గోవిందకల్ప వృక్ష నరసింహ ఆశ్రమంలో సోమవారం రాజశ్యామల సహిత మహా చండీయాగం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఉపాసకులు డాక్టర్ శ్రీమాన్ కృష్ణ చైతన్య మాట్లాడుతూ కుటుంబ వృద్ధి, సకల కార్యసిద్ధి కొరకు, లోకకళ్యాణార్థం ఈ చండీయాగం నిర్వహించామని,గో గోవిందా కల్పవృక్ష నరసింహ సాలిగ్రామ ఆశ్రమంలో ముడుపులు కట్టిన భక్తులకు 21 రోజుల్లో ఫలితం కలిగిందని, సుమారు 700 సంవత్సరాల క్రితం తమ తరాల నుంచి వచ్చిన సాలగ్రామ దర్శనం అనంతరం చాలామంది

మిగతా 2 లో...

## సబ్ రిజిష్టర్ కార్యాలయంలో..
# పార్టీషన్ దందా...

**ఎజెన్సీ భూములపై పార్టీషన్ రిజిస్ట్రేషన్ దందా...**
**విచ్చలవిడిగా వ్యవహరిస్తున్న సబ్ రిజిష్టర్లు**
**వేల నుండి లక్షల్లో వసూళ్లు..**
**ఆర్థిక దోపిడికి గురవుతున్న గిరి ‘ జనం ’**
**డాక్యుమెంట్ రైటర్సే సూత్రదారులు..**




2 లో..

# కుక్కల నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్

**–100 కుక్కలను కొత్తగూడెం డాగ్ కేర్ సెంటర్ కు తేరలింపు**

**–కుక్కలకు కుటుంబ నియంత్రణ చికిత్సలు, వ్యాక్సినేషన్లు**

**–ఒక్కో కుక్కకు రూ. 1650 ఖర్చు**

**–కుక్కల నియంత్రణకు జిల్లా వ్యాప్తంగా కార్యాచరణ**



*ఇల్లెందు, ఫిబ్రవరి 17, ప్రజాజ్యోతి:*

జిల్లా వ్యాప్తంగా మున్సిపాలిటీల పరిధిలో వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో వీధి కుక్కల స్వైర విహారంతో అనేకమంది కుక్కకాటును చవిచూశారు. ప్రతి వార్డులో పదికి పైగా వీధి కుక్కలు ఆ వార్డు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న విషయం తెలిసిందే. వీధి కుక్కల భయంతో రాత్రి సమయాల్లో పిల్లలు, పెద్దలు బయటకు వచ్చేందుకు బెంబేలెత్తిపోతున్నారు. రాష్ట్రంలో రాకసి కుక్కల స్వైర విహారంతో అనేక మంది చిన్నారులు ప్రాణాలను సైతం

మిగతా 2 లో...

# గిరిజన సమస్యలు తక్షణమే పరిష్కరించేలా అధికారులు చొరవ చూపాలి

(మొదటి పేజీ తరువాయి...)

పరిష్కరించేలా చొరవ చూపాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో ఆదివాసీ గిరిజన గ్రామాల నుంచి వచ్చిన గిరిజనుల నుంచి అర్జీలు స్వీకరించి తన పరిధిలో ఉన్నవాటిని వెంటనే పరిష్కరించి మిగిలిన వాటిని సంబంధిత అధికారులకు పంపి గిరిజన కుటుంబాలకు జీవనోపాధి పెంపొందించేందుకు యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పోడు భూములు, వ్యక్తిగత సమస్యలు, స్వయం ఉపాధి పథకాల రుణాలు, పట్టాభూములకు రైతుబంధు, జీవనోపాధి పెంపొందించేందుకు ఆర్థికసాయం, ట్రైకార్ సబ్సిడీ రుణాలు, ఇసుక సొసైటీల ఏర్పాటుకు, సోలార్ విద్యుత్ కనెక్షన్లు ఇప్పించడానికి, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక సాయం, గురుకులం సీట్లు, పై చదువులకు ఆర్థికసాయం కోసం అర్జీలు వచ్చినట్లు తెలిపారు గిరిజనదర్బార్ లో వచ్చిన అర్జీలు ఆన్లైన్ చేయించి ప్రత్యేక రిజిస్టర్ లో నమోదు చేసి ప్రతి గిరిజన కుటుంబానికి విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్ , డీడీ మణెమ్మ, ఎస్టీసీ రవీంద్రనాథ్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ చంద్రశేఖర్, ఏవో సున్నం రాంబాబు, ఎస్వీ భాస్కరన్, ఏపీవో పవర్ వేణు, ఆర్వోఎస్ఆర్ డిటీ లక్ష్మినారాయణ, డీఎస్ ప్రభాకర్రావు, ఎల్బీఆర్ డీటీ మణిదర్, మేనేజర్ ఆదినారాయణ, గురుకులం ఏవో వరేందర్, ఐసీడీఎస్ సూపర్వైజర్ అనసూయ, హెచ్ఐవో లింగానాయక్, జేడీఎం హరికృష్ణ, మిషన్ భగీరథ ఏఈఈ నారాయణరావు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది భద్రమ్మ, మమత, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# అమ్మో..పాఠశాలలో క్షుద్ర పూజలు...?

(మొదటి పేజీ తరువాయి...)

క్షుద్ర పూజలు ఏంటి అంటూ గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై ఆ పాఠశాలను సందర్శించిన నివ్వెర పోయారు. గ్రామాల్లో ఎక్కడో ఒకచోట ఇలాంటి సంఘటనలు చవిచూసే ఉంటాం. పంట పొలాల్లో నలుగురు నడిచే దారుల్లో ఎక్కడో ఒక చోట గోప్యంగా క్షుద్ర పూజలు నిర్వహిస్తూ సంబంధిత వారిని భయాందోళనలకు గురి చేస్తుంటారు. ఎన్నడూ లేనిది ఎప్పుడూ చూడనిది ఏకంగా విద్యార్థులు చదివే పాఠశాలలో క్షుద్ర పూజలు ఏంటి అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఉపాధ్యాయుని భయపెట్టడానికా.. విద్యార్థులు అవి చూసి పరిగెత్తి పారిపోవడానికా తెలియదు కానీ చంద్రుగొండ మండలం బాలికుంట గ్రామంలో జరిగిన పాఠశాలలో క్షుద్ర పూజలు. జిల్లావ్యాప్తంగా ప్రకంపనాలు సృష్టించాయి. ఇప్పటికే ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసి విద్యార్థుల హాజర శాతాన్ని పెంచేందుకు వినూత్నంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ పాఠశాలలో జరిగిన క్షుద్ర పూజల వ్యవహారం ప్రభుత్వ పాఠశాలకు పెను ప్రమాదం సంభవించినట్లు ఉంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఈ విషయంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# అత్యంత వైభవంగా... రాజశ్యామల యాగం



(మొదటి పేజీ తరువాయి...)

భక్తులకు తీరని కోరికలు తీరాయని అన్నారు. యాగం అనంతరం అమృత వల్లి సమేత కల్ప వృక్ష నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. సోమవారం జరిగిన కళ్యాణ మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు హాజరై సాలగ్రామ నరసింహ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఉపవాసకులు కృష్ణ చైతన్య ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి నరసింహ స్వామి చిత్రపటాన్ని అందించారు. యాగం అనంతరం భక్తులందరూ స్వామివారిని దర్శించి అన్నప్రసాదని స్వీకరించి తరించారు.

# కుక్కల నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్

(మొదటి పేజీ తరువాయి...)

కోల్పోయిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఇల్లందు మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో వీధి కుక్కలను నియంత్రించే పనిలో మున్సిపాలిటీ యంత్రాంగం నడుం బిగించింది. ఇల్లెందు మున్సిపాలిటీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలో కుక్కలను అరికట్టేందుకు వాటి నుంచి ప్రజలను కాపాడేందుకు ప్రత్యేక చొరవ చూపిస్తున్నారు. అందులో భాగంగా వీధి కుక్కల సంఖ్యను నియంత్రించే క్రమంలో ప్రతి వార్డులో వీధి కుక్కలను పట్టుకుని కొత్తగూడెంలోని డాగ్ కేర్ సెంటర్ కు తరలిస్తున్నారు. ఇలా తరలించిన వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలను చేయిస్తున్నారు. అనంతరం 4 రోజులపాటు వాటికి ప్రత్యేక ఆహారం ఇస్తూ కుట్లు మానేవరకు డాగ్ కేర్ సెంటర్ లోనే ఉంచనున్నారు. అంతేకాదు కుక్కలకు వ్యాక్సినేషన్ సైతం వేసి కుక్క కాటు వల్ల ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసే ప్రయత్నం చేస్తున్నారు. వ్యాక్సినేషన్ అనంతరం తిరిగి ఎక్కడి కుక్కలను అక్కడ వదిలి వేస్తున్నారు. ఇలా కుక్కలను పట్టుకుని తరలించడం కుటుంబ నియంత్రణ చికిత్సలకు ఆహారం వ్యాక్సినేషన్ కు కలిపి మొత్తం ఒక్కొక్క కుక్కకు రూ.1650 ఖర్చు చేస్తున్నారు. గతంలో వీధి కుక్కలను పట్టుకుని అటవీ ప్రాంతంలో వదిలిపెట్టేవారు. కానీ కుక్కల సంఖ్యను పూర్తిస్థాయిలో నియంత్రించే విధంగా వాటికి శస్త్ర చికిత్సలను చేయడం వల్ల వీధి కుక్కల సంఖ్యను పూర్తిస్థాయిలో నియంత్రించవచ్చని అధికారులు పేర్కొంటున్నారు. అందులో భాగంగానే ఇల్లెందు మున్సిపల్ పరిధిలో ఇప్పటివరకు సుమారుగా 100కు పైగా కుక్కలను పట్టుకుని వాటిని కొత్తగూడెంలోని డాగ్ కేర్ సెంటర్ కు తరలించారు. కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలను చేయించడం వల్ల భవిష్యత్తులో వీటి సంఖ్య పూర్తిగా తగ్గిపోయే అవకాశం లేకపోలేదు. ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ చేపట్టిన ఈ ప్రత్యేక డ్రైవ్ పట్ల ఇల్లందు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో తమకు వీధి కుక్కల సమస్య ఉండబోదని భావిస్తున్నట్లు పేర్కొంటున్నారు.



### కోతుల బెడద పై శ్రద్ధ వహిస్తే బాగు..

ఇల్లందు పురపాలక పరిధిలో వీధి కుక్కల బెడదను పరిష్కరించే పనిలో ఉన్న పురపాలక అధికారులు కోతులు పెడుతున్న సైతం పరిష్కరించే దిశగా ఆలోచన చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. కోతుల బెడద వల్ల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ప్రజలు వాపోతున్నారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్న కోతులు ఇండ్లలోకి చొరబడి బీభత్సం సృష్టిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### కుక్కల సంఖ్యను నియంత్రించేందుకే: శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్.

జిల్లా వ్యాప్తంగా వీధి కుక్కలను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టాము. గత కలెక్టర్ అనుదీప్ సమయంలోనే కుక్కల కుటుంబ నియంత్రణ వ్యాక్సినేషన్ కై నిధులను కేటాయించారు. కోతులు బేడధను సైతం నివారించేందుకు చర్యలు చేపడతాం.



# సబ్ రిజిష్టర్ కార్యాలయంలో.. పార్టీషన్ దందా...

**ఎజెన్సీ భూములపై పార్టీషన్ రిజిస్ట్రేషన్ దందా...**

**విచ్చలవిడిగా వ్యవహరిస్తున్న సబ్ రిజిష్టర్లు**

**వేల నుండి లక్షల్లో వసూళ్లు..**

**ఆర్థిక దోపిడికి గురవుతున్న గిరి ' జనం '**

**డాక్యుమెంట్ రైటర్సే సూత్రదారులు..**

*భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17, ప్రజాజ్యోతి :*

జిల్లాలోని సబ్ రిజిష్టర్ కార్యాలయాలలో పార్టిషన్ రిజిస్ట్రేషన్ పేరిట విచ్చల విడిగా దందా నడుస్తుంది. నివాస భూములకు నామ మాత్రపు హక్కులు కల్పించే ఈ ప్రక్రియను కొందరు ప్రభుద్దులు సిండికేట్ గా మారి పైసా వసూళ్లకు పాల్పడుతున్నారు. జిల్లాలో ఎక్కువ మేర ఏజెన్సీ ప్రాంతాలు కావడం, ఆ ప్రాంతంలో నివసించే భూములకు ఎలాంటి అధికారిక హక్కులు లేకపోవడంతో ఈ పార్టిషన్ రిజిస్ట్రేషన్ పద్దతిని కొందరు తెరపైకి తీసుకువచ్చారు. దీనికి తోడు కొన్ని మైక్రో ఫైనాన్స్ బ్యాంకులు వీటిపై రుణాలు సైతం ఇస్తుండడంతో ఈ ప్రక్రియకు మరింత డిమాండ్ పెరిగింది. ఇదే అదునుగా భావించిన జిల్లాలోని సబ్ రిజిష్టర్ అధికారులు, సీనియర్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్లుగా చలామని అవుతున్న కొందరు కలిసి రోజు వారి లక్షల్లో సంపాదిస్తున్నారు. ఈ వ్యవహారమంతా ఉన్నతస్థాయి అధికారులకు తెలిసినా ఏం తెలియనట్టు వ్యవహరించడం పట్ల పలువురు విస్మయం వ్యక్తపరుస్తున్నారు. కొత్తగూడెం సబ్ రిజిష్టర్ కార్యాలయంలో ఈ వ్యవహారం మరింతగా మితిమీరుతుంది.

### పార్టిషన్ డిడ్ అంటే...!

నివాస స్థలంలో స్థానికంగా ఎన్నో ఏళ్ల తరబడి ఉంటూ, ఎలాంటి అధికారిక చట్టపరమైన డాక్యుమెంట్లు కలిగి ఉండనటువంటి స్థలాలను పార్టిషన్ డీడ్ ద్వారా నామమాత్రపు హక్కులు కలిగించడం . ఇందులో ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతాలలో నివాసం ఉంటున్న ఇంటి స్థలాలు , ఉమ్మడి కుటుంబాలుగా నివాసముంటూ, తమ సహోదరులకు, సంతానానికి




గిఫ్ట్ డిడ్ ద్వారా యాజమాన్య హక్కులను కల్పించే ఓ ప్రక్రియ ఇది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం కావడంతో ఇక్కడ చట్టపరమైన యాజమాన్య హక్కులు కలిగి ఉన్న వారి సంఖ్య తక్కువే. దీంతో పార్టిషన్ రిజిస్ట్రేషన్లకు ఏజెన్సీ ప్రాంతాలలో నివాసం ఉంటున్న ప్రజలు ఎక్కువగా ఈ ప్రక్రియపై ఆసక్తి చూపుతున్నారు. దీంతో పాటు కొన్ని మైక్రో ఫైనాన్స్ బ్యాంకులు ఇలాంటి పార్టిషన్ రిజిస్ట్రేషన్ అయిన భూములపై ఇంటి రుణం మంజూరు చేస్తామని ముందుకు రావడంతో దీనిపై ఏజెన్సీ వాసులు మరింత మొగ్గు చూపుతున్నారు . ఇదే అదునుగా భావించిన కొందరు సిండికేట్లుగా ఏర్పడి పార్టిషన్ రిజిస్ట్రేషన్ పేరిట రోజువారి లక్షల రూపాలయు కొల్లగొడుతున్నారు. దీనిపై పూర్తిగా అవగాహన లేని గిరిజన ప్రజల సొమ్మును కొందరు సబ్ రిజిష్టర్ అధికారులు జలగల్ల పిండుతున్నారు.

### కొత్తగూడెం సబ్ – రిజిస్టర్...?

జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో ఈ పార్టిషన్ రిజిస్ట్రేషన్ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. వాస్తవానికి ఈ రిజిస్ట్రేషన్ చేసేందుకు కొన్ని ప్రత్యేక నిబంధనలు ఉన్న వాటిని తుంగలో తొక్కుతూ ఇక్కడి అధికారులు ఇష్టారీతిని వ్యవహరిస్తున్నారు. ఈ రిజిస్ట్రేషన్ కు ప్రభుత్వ లెక్కల ప్రకారం మార్కెట్ రేటుపై 1 శాతం రుసుమును అధికారికంగా చెల్లిస్తే సరిపోతుంది. కాని ఈ అంశాన్ని భూతద్దాలలో చూపిస్తూ అమాయక ప్రజల నుండి సబ్ రిజిష్టర్ కార్యాలయ అధికారులు వేల నుండి లక్షల రూపాయలు అనాధికారికంగా వసూలు చేస్తున్నారు. ఇక్కడి ఏజెన్సీ భూములపై ప్రత్యేకంగా రుణ సదుపాయం అంటూ కొన్ని బ్యాంకులు ముందుకు రావడంతో రిజిష్టర్ అధికారులు అడ్డగోలుగా వసూలు చేస్తున్నారు. మొత్తంగా ఒక్కో నివాస స్థల రిజిస్ట్రేషన్ కు రూ. 6 వేల నుండి 9 వేల రూపాయలు మాత్రమే అధికారిక రుసుము ఉండగా.. ఈ సిండికేట్ మాత్రం రూ. 40 వేల నుండి లక్ష రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. ఈ అక్రమ సంపాదనలో ప్రధాన వాటా దారుడుగా సబ్ – రిజిష్టర్ వ్యవహరిస్తుండగా మిగిలిన అధికారులు తమవంతు వాటాలను స్వీకరిస్తున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ ఎపిసోడ్ మొత్తంలో సబ్ రిజిష్టర్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తమ చేతికి మట్టి అంటకుండా చాకచక్యంగా ముందుకు సాగుతున్నారు. కార్యాలయం ఎదుట ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండా సాధారణ డాక్యుమెంట్ రైటర్ గా ఉన్న నరేష్ అనే వ్యక్తి ద్వారా ఈ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు సమాచారం. రోజు కార్యాలయం మూసే సరికి ఈ వ్యక్తి అన్ని లెక్కలు చేసి ఏ అధికారికి ఎంత వాటా వెళ్లాలో పంపిణీ కార్యక్రమానికి పూనుకున్నట్లు వినికిడి. అయితే జిల్లా కేంద్రంలోని సబ్ – రిజిష్టర్ కార్యాలయంలో ఏజెన్సీ భూములను పార్టిషన్ రిజిస్ట్రేషన్ పేరిట ఇంత అక్రమం జరుగుతున్నా ఉన్నత స్థాయి అధికారులు పట్టించుకోక పోవడం గమనార్హం

# హమాలీలకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలి



**ఇల్లందు, ఫిబ్రవరి 17, ప్రజాజ్యోతి :**

హమాలీలకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని తెలంగాణ ప్రగతిశీల హమాలి & మిల్ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ) జిల్లా నాయకులు పాయం వెంకన్న కోరారు. సోమవారం హమాలీల 4వ రాష్ట్ర మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 21న రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో మహాసభలను నిర్వహించడం జరుగుతుందని, హమాలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. హమాలీ అండ్ మిల్ వర్కర్స్ కు సమగ్ర చట్టాన్ని చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 3 లక్షలకు పైగా వివిధ రంగాల్లో హమాలీ మిల్ కార్మికులు ఎగుమతి దిగుమతులు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా వ్యవసాయ మార్కెట్ సివిల్ సప్లై, ఎఫ్సీఐ, గ్రానైట్, మార్బుల్, ప్రభుత్వ, ప్రైవేట్ గోదాం, మార్కెట్, రైల్వే, ఆర్టీసీ, ట్రాన్స్పోర్ట్, బజార్ హమాలీ జట్టు మూటలు పని చేస్తున్నాయని పేర్కొన్నారు. ఎగుమతులు, దిగుమతులు నిలుపుదల చేస్తే ఎక్కడ పని అక్కడ ఆగిపోతుందోనని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నడుపుతున్న పాలకులు నేటికీ ఎటువంటి చట్టబద్ధమైన హక్కులు కల్పించకపోవడం వల్ల పాలకుల నిర్లక్ష్యం అర్థమవుతుందని ఆరోపించారు. కార్మికుల వేతన ఒప్పందాలు వ్యాపార వర్గాల దయ దాక్ష్యణ్యాలపై ఆధారపడి ఉన్నాయన్నారు. పని భద్రతా హక్కులు లేకపోవడం వల్ల చాలా దయనీయమైన పరిస్థితిలో కార్మికులు జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ హామాలి నాయకులు గట్టు ఎలేందర్, మోటం సంపత్, బొల్లా సీతారాములు, బొల్లి రవి, భాజ్య శీను, సందీప్ పవన్ కళ్యాణ్, వార శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలన

## బి.ఆర్.ఎస్ బాటలోనే కాంగ్రెస్ !

## సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నేత ఆవునూరి మధు

**టేకులపల్లి, ఫిబ్రవరి 17,ప్రజాజ్యోతి :**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20వ తేదీన ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ డెమోక్రసీ రాష్ట్ర నేత ఆవునూరి మధు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో న్యూ డెమోక్రసీ టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కార్యకర్తలతో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పాలన అసమర్థ పాలనగా తయారైందని అయన ఆరోపించారు. ప్రజలకు, కార్మిక వర్గాలకు ఇచ్చిన వాగ్దానం అమలు చేయలేక, కార్మికుల హక్కులను కాలరాస్తూ కేసీఆర్ పాలనను కాంగ్రెస్ తలపిస్తుందని అయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్య హర్జ, నర్సింగ్ , ఎట్టి నరసింహారావు, గుగులోతు రామచందర్, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్, బోడా మంచా, పివైఎల్ రాష్ట్ర నాయకులు నోముల భాను చందర్, తోటకూరి సతీష్, చింత భద్రం, ధనసరి నరేష్, భూక్య మహేష్, ఊకే సురేష్, గుగులోతు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# దేరంగుల పోషంను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**ఇల్లందు, ఫిబ్రవరి 17, ప్రజాజ్యోతి :**

బిఆర్ఎస్ మండల నాయకుడు దేరంగుల పోషం కుమారుడు సాయి ఇటీవల మృతి చెందాడు. సోమవారం మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, హరిసింగ్ నాయక్ దంపతులు వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. అధైర్య పడవద్దని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, నాయకులు దేవిలాల్ నాయక్, సిలువేరి సత్యనారాయణ, జెకె శ్రీనివాస్, శీలం రమేష్, భావ్ సింగ్ నాయక్, జాఫర్ హుస్సేన్, అబ్దుల్ నబీ, అబ్దుల్ జబ్బార్, గిన్నారపు రాజేష్, సాత్తాల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, మునిగంటి శివ, వంగ సునీల్, శ్రీకాంత్, నెమలి నిఖిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

**పాల్వంచ, ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి :**

పాల్వంచ బీ.ఆర్.యస్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ మొట్టమొదటి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలను సోమవారాం పాల్వంచలో బీ.ఆర్.యస్ యూత్ గట్టాయిగూడెం కార్యకర్తల సమక్షంలో పార్టి నాయకులు మల్లెల రవిచంద్ర కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ అత్యున్నత స్థాయికి తీసుకెల్లిన ఘనత కేసీఆర్ కే దక్కిందని తెలిపారు. కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మల్లెల రవిచంద్ర ను యూత్ నాయకులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు కాంపాటి మహేష్, కాంపాటి దుర్గా ప్రసాద్, జెట్టి శ్రీకాంత్, రంజిత్, పెప్సీ సమ్మయ్య గౌడ్, జావీద్ తదితరులు పాల్గొన్నారు .



# జీనేక్స్ సీడ్స్ ఇండియా పంట అధిక దిగుబడిపై రైతులకు అవగాహన

**ఆళ్ళపల్లి , ఫిబ్రవరి17 ప్రజాజ్యోతి :**

మండల పరిధిలోని మర్కోడు గ్రామానికి చెందిన గొగ్గెల సతీష్ అనే రైతు రాఘవాపురం గ్రామ చివరిలో వేసిన సింహారకం (1134) మక్కల పంటను సోమవారం ఉదయం పరిశీలించారు. మొక్కజొన్న పంట వద్ద జీనేక్స్ సీడ్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ వారి పంట దిగుబడి పై 300 మంది రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు. జీనేక్స్ వారి నవతరం హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాల కంకి పొడవుగా బలమైన గింజలతో ఉన్నాయని దీనివల్ల అధిక దిగుబడి వచ్చిందని ఎంతో సంతృప్తి వ్యక్తం చేశారు. కష్టపడి సాగుచేసిన మొక్కజొన్నల పంటకు అధిక దిగుబడి రాబడి వచ్చినప్పుడే రైతులకు అసలైన ఆనందం లభిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కంపెనీ యజమాన్యం శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ... విత్తనంలో పంట పండించిన రైతుకు అధిక దిగుబడి రావడం ఏజెన్సీ గ్రామీణ రైతులతో పాటుగా డీలర్లకు కంపెనీకి గొప్ప పేరు ప్రఖ్యాతలు లభించిందని వారు ఆశా భావం వ్యక్తం చేశారు. తదనంతరం సింహారకం పంట అధిక దిగుబడి రావడంతో రైతును ప్రముఖ వ్యాపారస్తుడు బూర్ల రాంబాబు శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జగన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**టేకులపల్లి, ఫిబ్రవరి 17, ప్రజాజ్యోతి :**

మండలంలోని బీఆర్ఎస్పార్టీ కార్యాలయంలోఆ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్కట్చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కేకు, పండ్లు ప్రజలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బోడ బాలు నాయక్, ఉపాధ్యక్షులు సి హెచ్. సత్యనారాయణ జిల్లా నాయకులు బానోత్ రామ్, అధికార ప్రతినిది బానోత్ కిషన్, మాజీ ఎంపిటిసి భూక్య బాలకృష్ణ, జాలాది అప్పారావు, ఉద్యమ నాయకులు భూక్య లాలు, కుమ్మరి కిరణ్, తేజవత్ రవి, ఎం. బాలు, మౌలానా, బానోత్ రవి, మూడు మాంద్యం, బోడ ప్రసాద్ పాల్గొన్నారు.

# టేకులపల్లి రైతులకు అందుబాటులో మిర్చి మార్కెట్

## మిర్చి మార్కెట్ను సద్వినియోగం చేసుకోండి



**టేకులపల్లి, ఫిబ్రవరి 17, ప్రజాజ్యోతి :**

ఇల్లందు మార్కెట్ కమిటీ పరిధిలోని టేకులపల్లి సబ్ యార్డ్ లో మిర్చి కొనుగోలును రైతు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మార్కెట్ అధికారి జాల నరేందర్ తెలిపారు. టేకులపల్లి సబ్ యార్డ్ లో సోమవారం మిర్చి కొనుగోలు కేంద్రమును ఆయన ప్రారంభించారు. తొలి రోజు జెండా పాట లో మిర్చి ధర రూ.13300కు స్థానిక వ్యాపారి కూచ్చిపూడి నాగయ్య కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ గ్రేడ్ సెక్రెటరీ ఇల్లందు వి. సుచిత్ర, గ్రేడ్ 3 కార్యదర్శి నరేష్ కుమార్, సూపర్వైజర్ వి. శ్రీనివాస్ రావు, సెక్యూరిటీ గార్డ్ జి. రంజిత్, సిహెచ్. లక్ష్మయ్య, జే. కార్తీక్, మునీర్, శ్రీనివాసరావు, మోహన్ రావు, హరికృష్ణ, మధు, విజయ, లక్ష్మి, వ్యాపారులు నాళ్ల సోమ సుందర్, వీరు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికల వసతి గృహాలలో మౌలిక సదుపాయాలను కల్పించాలి

**భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 17 ప్రజాజ్యోతి :**

బాలికల వసతి గృహాలలో మౌలిక సదుపాయాలను కల్పిస్తూ విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి డిమాండ్ చేశారు. దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు బివి రాజు ఉపాధ్యక్షురాలు కళ్యాణిల ఆదేశానుసారం సోమవారం బాలికల వసతి గృహాలను దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సందర్శించి విద్యార్థినిలతో మాట్లాడి పలు సమస్యలపై ఆయా వార్డెన్లకు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల వసతి గృహాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, సరైన పర్యవేక్షణ లేని కారణం తోనే ఇటీవల బూర్గంపాడు మండలంలో ఒక విద్యార్థిని ఆచూకీ ఇప్పటివరకు దొరకలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహాలలో బాలికలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం మెనూ ప్రకారం ఆహారాన్ని అందిస్తూ విద్యార్థులు అనారోగ్య భారిన పడకుండా ఎక్కువ సమయం చదువుకునే విధంగా వార్డెన్లు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులతో పాటు స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి మంగళవారం 18 ఫిబ్రవరి 2025

# మండల కేంద్రంలో నూతన గ్యాస్ ఏజెన్సీ ప్రారంభం





## ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య

*ఆళ్ళపల్లి, ఫిబ్రవరి17 ప్రజాజ్యోతి :*

ఆళ్ళపల్లి మండల ప్రజలకు సోమవారం గ్యాస్ ఏజెన్సీ సేవలను ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అందుబాటులోకి తీసుకువచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని సమ్మక్క సారక్క గ్యాస్ ఏజెన్సీ ని ఆయన ప్రారంభించారు. మాట్లాడుతూ ఆళ్ళపల్లి మండల ప్రజలకు గతంలో గ్యాస్ సేవలు అందుబాటులో లేక సుదూర ప్రాంతమైన ఇల్లందు నుండి గ్యాస్ బండ్లు రావడంతో ప్రజలపై రవాణా ఖర్చు పడి గ్యాస్ ధర పెరగడంతో ఇబ్బంది పడేవారు . ఇక మండల కేంద్రంలో గ్యాస్ సేవలు అందుబాటులోకి రావడంతో కొంత ఉపశమనం కలుగుతుందని అన్నారు. గ్యాస్ ఏజెన్సీ ప్రొప్రైటర్ పూనెం నరసయ్య, ధనలక్ష్మి, కుమారులు భరత్, భార్గవ్ ముఖ్య అతిధులు స్థానిక ఎస్సై రతీష్, కాంగ్రెస్ అధ్యక్షులు పాయం రామనరసయ్య, వ్యాపారస్తు లు బూరుగడ్డ రాములు, సంక ప్రభాకర్, నరెడ్ల వెంకన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

*ఇల్లందు, ఫిబ్రవరి 17, ప్రజాజ్యోతి:*

బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను సోమవారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో స్థానిక ఐతా ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. 70 కేజీల భారీ కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా కొత్త బస్టాండ్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం కేసిఆర్ జన్మదిన వేడుకలు




*బూర్గంపాడు, ఫిబ్రవరి17 ప్రజా జ్యోతి :*

బూర్గంపాడు మండలం సారపాకలో మాజీ సీఎం కేసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రేగా యూత్ బానోత్ శ్రీను ఆధ్వర్యంలో రాజీవ్ నగర్ కాలనీ సత్యసాయి స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ప్రారంభించారు. ముందుగా మాజీ సీఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కటింగ్ చేశారు. అనంతరం సుమారుగా 100 మంది యువకులతో పాటు ఆయన రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ ప్రాంత అభివృద్ధి, అన్నివర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని తెలిపారు. తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాక్షించారు. భద్రాచలం శ్రీరాముని ఆశీస్సులు కెసిఆర్ కి ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ పోడియం ముత్యాలమ్మ, ఉద్యమకారులు పోయం నరేందర్, సారపాక టౌన్ పార్టీ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాసరావు, బొల్లు సాంబశివ రావు, బిట్రా సాయిబాబా, వలదాసు సాలయ్య, పూర్ణ, లక్ష్మి రెడ్డి, బొబ్బిలి, కనకాచారి, అశోక్ కృష్ణ, శివ, మాజీ ఎంపిటిసి వెంకటరమణ పంగి సురేష్, చరణ్, మిట్టకంటే సురేందర్ రెడ్డి, అలీమ్ పాషా, సూదిపాక ఈశ్వర్, సాయి, వంశీ, సాయి, శ్రీను, నాని , కుర్సం వెంకన్న, తుంగ నాగయ్య, ఉప్పుసాక సురేష్,కోట జయరాజ,శ్రీను పాల్గొన్నారు.

## విద్యార్థులు స్వామి వివేకానందాను ఆదర్శంగా తీసుకోవాలి : ధర్మపురి ప్రసాద్

*పాల్వంచ, ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి :*

భారతదేశ ఆధ్యాత్మిక చింతనను ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన స్వామి వివెకానందా ఆశయాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని విద్యనభ్యసించాలని ప్రముఖ ట్యూషన్ మాస్టర్ ధర్మపురి ప్రసాద్ విద్యార్థులకు సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం జగన్నాధపురం గ్రామంలో గత ముప్పై సంవత్సరాల నుండి శ్రీ వివేకానంద ట్యుటోరియల్ ట్యూషన్ పాయింట్ ను నడిపిస్తున్న ప్రసాద్ ,ట్యూషన్ వార్షికొత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జర్నలిస్టు శనగ రామచందర్ రావు హాజరై ట్యూషన్ బెస్ట్ స్టూడెంట్ అవార్డ్ జగన్నాధపురం హై స్కూల్ లో విద్య నభ్యశిస్తున్న యలగందుల జగదీష్ కు మెమోంటో తో పాటు ప్రైజ్ మనీని అందచే సారు. తొమ్మది,పదవ తరగతి విద్యార్థులకు పరిక్ష ఫ్యాడ్లు, కంఫాక్స్ లు, మిగతా విద్యార్థులకు కంఫాక్స్ లు అందచేసారు. ఈ సందర్భంగా ట్యూషన్ మాస్టర్ ప్రసాద్ ను పూర్వ విద్యార్థులు ఘనంగా శాలువాతొ సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కునుకుంట్ల సుధాకర్, పాటి దుర్గా ప్రసాద్, వీర నారాయణ, పెనతల ప్రభాకర్, ధరిపెల్లి వీరాస్వామి, లింగంపల్లి పెద్దబ్బాయి, ధర్మపురి ఉషశ్రీ, ధర్మపురి సాయిక్రుష్ణ తదితరులు పాల్గొన్నారు.




## తునికాకు టెండర్లను పిలిచి ప్రూనింగ్ పనులను వెంటనే ప్రారంభించాలి

### గిరిజనులకు, పేదలకు తునికాకు సేకరణ వేసవి పంట

### ఎఫ్. డి .ఓ సుజాత కు వినతి

*భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 17ప్రజాజ్యోతి :*

తునికాకు టెండర్లను పిలిచి ప్రూనింగ్ పనులను వెంటనే ప్రారంభించాలని, గిరిజనులకు, పేదలకు తునికాకు సేకరణ గిరిజనులకు, పేదలకు వేసవి పంట అని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్యలు ఎఫ్డిఓ సుజాతకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ ఏజెన్సీలోని గిరిజనులు, ఇతర పేదలకు తునికాకు సేకరణ రెండవ పంటగా వేసవి పంటగా ఉపాధి కల్పిస్తోందని అటువంటి తునికాకు సేకరణ ప్రక్రియను ప్రారంభించడంలో రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తుందని అన్నారు. ఇప్పటికే తునికాకు టెండర్లు పూర్తిచేసి ప్రూనింగ్ పనులు ప్రారంభించాల్సి ఉండగా నేటికీ టెండర్లు కూడా పిలవకపోవడం దారుణమని అన్నారు. రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ తోపాటు రాష్ట్రస్థాయిలో అధికారులకు అనేకమార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ ప్రభుత్వం తునికాకు ప్రక్రియను ప్రారంభించడంలో మీన మేషాలు లెక్క పెడుతోందని విమర్శించారు. ఏజెన్సీలో గెలిచిన గిరిజన ఎమ్మెల్యేలు, ఎంపీలు తునికాకు సమస్య పై నోరు మెదపకపోవడం సిగ్గుచేటని అన్నారు. తునికాకు టెండర్ల ప్రక్రియను ప్రారంభించి తునికాకు ప్రూనింగ్ పనులను వెంటనే ప్రారంభించక పోతే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏజెన్సీ వ్యాప్తంగా దిగ్బంధనం కార్యక్రమాన్ని చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాక శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి, మర్మం చంద్రయ్య, గిరిన సంఘం బాధ్యులు రామ్మూర్తి, ఆదయ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గోపాల్ రెడ్డి పన్నాల గెలుపు ఖాయం

*పాల్వంచ, ఫిబ్రవరి 17ప్రజా జ్యోతి :*

ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా తన గెలుపు కోసం మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి ఉపాధ్యాయులకు అధ్యాపకులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం కొత్తగూడెం, పాల్వంచ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇప్పుడు జరుగుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు ఎన్నికలు ఈరోజు చూస్తే రాజకీయ పార్టీల తలతన్నే విధంగా ఉన్నవనిపిస్తుందని అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఇంత పెద్ద ఎత్తున డబ్బు ఖర్చు పెట్టడం చూస్తున్నాం . ఎక్కడి నుంచి వచ్చినది ఇంత ఖర్చు పెట్టినవారు రేపు గెలుపొందిన తర్వాత అంతకు రెట్టింపు సంపాదించు కుంటారే తప్ప ఉపాధ్యాయుల విద్యారంగ సంక్షేమం కోసం పనిచేయరు అనేది నిజం. అందుకే బుద్ధి జీవులైనటువంటి ఆచార్య అధ్యాపక ఉపాధ్యాయులు ఆలోచించి ఇంకా సమాజంలో ఉపాధ్యాయులు నీతి నిజాయితీగా ఉన్నారని రుజువు చేసుకునేందుకు నిజాయితీ కలిగిన ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు గోపాల్ రెడ్డి పన్నాలను మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించవలసిందిగా కోరినారు. పోటీలో ఎంతమంది ఉన్నప్పటికీ గోపాల్ రెడ్డి పన్నాల గెలుపు ఖాయమనీ భద్రాది కొత్తగూడెం టీజేఎస్ జిల్లా అధ్యక్షులు దేవదానం అన్నారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మంత్రిని కలిసిన ఎమ్మెల్యే సతీమణి





*ఇల్లందు, ఫిబ్రవరి 17, ప్రజాజ్యోతి:*

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఖమ్మంలో వారి స్వగృహంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమణి కోరం లక్ష్మి మర్యాదపూర్వకంగా కలిశారు. అదేవిధంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డిని కలిశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**భద్రాచలం, ఫిబ్రవరి 17 ప్రజాజ్యోతి :**



తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు సోమవారం భద్రాచలంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో టీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణలు పాల్గొన్నారు. తొలుత అంబేద్కర్ సెంటర్ లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం అభయాంజనేయస్వామి పార్కులో వృక్షార్చనలో భాగంగా మొక్కలు నాటారు. శాంతినగర్ కాలనీలోని దివ్యాంగుల పాఠశాల వద్దకు వెళ్లి వారికి మిఠాయిలు, పండ్లు అందించి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా రావులపల్లి, మానేలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఉన్నంతకాలం కేసీఆర్ పేరు చరిత్రలో నిలిచే ఉంటుందని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సంక్షేమ రాష్ట్రంగా తెలంగాణ అభివృద్ధిపథంలో దూసుకుపోయిందని నేటి రేవంత్ పాలనలో రాష్ట్రం ఏవిధంగా ఉందో ప్రజలకు అర్ధమవుతుందని, సీఆర్ పాలనకు రేవంత్ పాలనకు స్పష్టమైన తేడాను ప్రజలు గమనించారని రానున్న కాలంలో కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోకన్వీనర్ రేపాక పూర్ణచందర్రావు, నాయకులు కొల్లం జయ, ప్రేమ కుమార్, రామకృష్ణ, లంకపల్లి విశ్వనాథ్, కోలా రాజు, గుంజా ఏడుకొండలు, కాపుల సూరిబాబు, ప్రకాష్, అంబటికర్ర కృష్ణ, హరితసేన నియోజకవర్గ నాయకులు కీసర యువరాజు, మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖాదర్, యువజన నాయకులు బాబి, మురళి, డానియల్ , సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది నాగేశ్వరరావు, ప్రసాద్, రాఘవ, మహిళా నాయకురాళ్ళు కావూరి సీతామహాలక్ష్మి పూజల లక్ష్మి, ప్రియాంక, స్రవంతి, రాణిలు పాల్గొన్నారు.

# టీఎస్ సిపిఎస్ ఈయు యుద్ధభేరి వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**టేకులపల్లి, ఫిబ్రవరి 17, ప్రజాజ్యోతి :**



టీఎస్ సిపిఎస్ ఈ యు యూనిఫైడ్ పెన్షన్ విధానం వ్యతిరేకిస్తూ మండలం లోని కాంట్రిబ్యూటరీ పెన్షన్ (సిపిఎస్ ) ఉద్యోగస్తులు టేకులపల్లి గవర్నమెంట్ హై స్కూల్ లో సమావేశం నిర్వహించారు . మార్చి 2న హైదరాబాదులో జరిగే యుద్ధభేరి వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2004 తర్వాత నియామకం పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు పి ఎఫ్ ఆర్ డి ఏ చట్టం అమలు చేసి సిపిఎస్ విధానం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల వృద్ధాప్యాన్ని చీకటిలో పడేశారని అన్నారు . కనీసం ఆసరా పెన్షన్ కి వచ్చినంత డబ్బులు కూడా రాక ఉద్యోగులు రోడ్డున పడే పరిస్థితిలో టీఎస్ సిపిఎస్ ఈ యు వివిధ సందర్భాలలో పోరాటం చేయడం మూలంగా గ్రాడ్యువిటీ చనిపోయిన సిపిఎస్ ఉద్యోగ కుటుంబాలకు కుటుంబ పెన్షన్ సాధించుకున్నాం అని అన్నారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కొత్తగా యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ యుపిఎస్ పేరుతో మరో కొత్త విధానం తీసుకురావడం టి ఎస్ సి పి ఎస్ ఈ యు సంఘం పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు అన్నారు. ఈ విధానం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తే ఉద్యోగ ఉపాధ్యాయులకు పోరాడి సాధించుకున్న ఫలాలు కోల్పోవడమే అన్నారు. ఎటువంటి ఆర్థిక భరోసా లేనందుకు ఈ యుపిఎస్ విధానానికి వ్యతిరేకంగా మార్చి 2 ఇందిరాపార్క్ హైదరాబాదులో జరిగే ధర్నాకు రాష్ట్రంలోని సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యుపిఎస్ విధానం అమలు పరచకుండా చూడాలని, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పెట్టినట్టుగా తెలంగాణ రాష్ట్రం రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయుల పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు బి.నాగునాయక్, వి.హాతిరాం నాయక్, కుంజా.రవి, మండల నాయకులు ఎం.రమణ, బి.ఫుల్ సింగ్,రమేష్, హీరోలాల్, రవికుమార్, మోహన్ రావు,చందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డుల్లో పారిశుధ్య లోపం





**కొత్తగూడెం మున్సిపాలిటీ, ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి.**

కొత్తగూడెం లోని 34 వ వార్డులో కాల్వాలు తీయపోవడం వల్ల కాలువల్లో పేరుకు పోతున్న మురికి మరియు ప్లాస్టిక్ వ్యర్థాలు కానరాని మున్సిపల్ స్ సిబ్బంది. నెలలో ఒకటి లేదా రెండు సార్లు మాత్రమే కాలువలు తిస్తూన్నారు మరియు ఆ తీసిన కలువలోని వ్యర్థని సరియయేన సమయంలో తీసుకెళ్లాకపోవడం తో మళ్ళీ అదే కాలువలో కి పడి డ్రైనేజీ పేరుకపోతుంది, 24 వ వార్డు విశ్వనాధ కాలనీ లో 50 లక్షల రూపాయల తో డ్రైనేజీ ప్రక్రియకు టెండర్లు ఇచ్చిన ఇంతవకు ప్రారంభం కానీ డ్రైనేజీ పనులు దీనిపై మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు వాపోతున్నారు.

# జీతాలు తగ్గిస్తే సమ్మె చేస్తాం...

### –ఐటీడీఏ పీవోకు సమ్మెనోటీసు అందించిన డైలీవైజ్ వర్కర్లు

**భద్రాచలం టౌన్,ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి ) :**

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాల్లో పనిచేస్తున్న డైలీవైజ్ వర్కర్లకు ప్రస్తుతం ఇస్తున్న జీతాలను తగ్గించాలనే ప్రభుత్వ చర్యలను వెంటనే నిలిపివేయాలని, లేనిపక్షంలో నిరవధిక సమ్మె చేస్తామని సీఐటీయూ ఆధ్వర్యంలో హాస్టల్ డైలీవైజ్ వర్కర్లు ఐటీడీఏ పీవో రాహుల్కు సోమవారం గిరిజన దర్బార్లో కలిసి సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా డైలీవైజ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి హీరాలాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి మాట్లాడుతూ ప్రస్తుతం రూ.28వేలు వస్తుందని, ప్రభుత్వ జీవో 84అమలు చేయడం ద్వారా రూ.11,700 జీతాన్ని తగ్గించే చర్యలు తీసుకుంటుందని, ఈ చర్యలు అంగీకరించేదిలేదన్నారు. వెంటనే జీవో 64 నిలిపివేయాలని, కనీస వేతనాల చట్టం ప్రకారం యధావిధిగా జీతాలు చెల్లించాలని పీవోకు ఇచ్చిన సమ్మె నోటీసులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు హీరాలాల్, లక్ష్మి, రమ, సమ్మక్క, రాధ, నాగమణి పాల్గొన్నారు.

# రసూల్ నాయక్ కుటుంబ సభ్యులకు చెక్కును అందజేసిన పూర్వ విద్యార్థులు

### స్నేహితునికి స్నేహితుల వితరణ



**పాల్వంచ ఫిబ్రవరి 17, ప్రజా జ్యోతి :**

ఇటీవల గుండెపోటుతో మరణించిన పాల్వంచ పట్టడానికి చెందిన జిమ్ అధినేత రసూల్ నాయక్ కుటుంబ సభ్యులకు పూర్వ విద్యార్థులు లక్ష రూపాయల చెక్కును సోమవారం అందజేశారు. పట్టణంలోని బొల్లోరిగూడెం లో గల హైస్కూల్లో 1979 80 సంవత్సరంలో పదవ తరగతి చదివిన రసూల్ నాయక్ అతని స్నేహితులు రసూల్ నాయక్ మరణ విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులందరూ కలిసి లక్ష రూపాయలను తోటి స్నేహితుల నుండి వసూలు చేసిన డబ్బులను రసూల్ నాయక్ కుటుంబ సభ్యులకు సోమవారం ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మృతుడు రసూల్ నాయక్ తో కలిసి చదివిన పూర్వ విద్యార్థులు మల్లెల వీరనారాయణ, ఎన్ నరసింహారావు, ఎండి ఖలీల్, లో పాల్గొని తమ కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందజేసిన తన నాన్నతో కలిసి చదివిన విద్యార్థులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ



**భద్రాచలం, ఫిబ్రవరి 17 ప్రజాజ్యోతి :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలోని మూలవరులకు హైదరాబాద్ కు చెందిన భక్తులు రూ.30లక్షలతో తయారుచేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక గొడుగులను అర్చకులు స్వామివారికి ధరింపచేశారు. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి బేడా మండపంలో నిత్యకల్యాణాన్ని జరిపారు.

# త్వరితగతిన ఆపార్ నమోదు చేయాలి



**ఇల్లందు, ఫిబ్రవరి 17, ప్రజాజ్యోతి:**

ప్రైవేట్ , వెల్ఫేర్ పాఠశాలలలో త్వరితగతిన ఆపార్ నమోదు చేయాలని జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు సతీష్ కుమార్, సైదులు, నాగరాజ శేఖర్ లు సూచించారు. సోమవారం అపార్ నమోదును పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అపార్ నమోదులో ఏమైనా సందేహాల ఉంటే నివృత్తి చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి స్వామి, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, యంఐఎస్, సిసిఓ, సిఆర్పి లు పాల్గొన్నారు.